**:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (22.06.2021)**

**01.** పల్లవి :

ఈతఁడు తారక బ్రహ్మమితఁడు మా దేవుఁడు ।
కౌతుకానఁ జెప్పే వినఁగదరే వో జనులు ॥ ॥ ఈతఁడు ॥

**02.** చరణం :

రాముఁడు ఇందీవరశ్యాముఁడు నానాసార్వ - ।
భౌముఁడు షోడశ కళా సోముఁడు ।
దోమటి రాక్షసులను తుత్తుమురు సేసినాఁడు ।
కామిత ఫలములిచ్చి కాచినాఁడు సురల ॥ ॥ ఈతఁడు ॥

**03.** చరణం :

పూర్ణుఁడు నీలమేఘ వర్ణుఁడు దానమున వి - ।
స్తీర్ణుఁడు వాహన సుపర్ణుఁడు ।
అర్ణవము దాఁటి రావణాదుల గెలిచినాఁడు ।
నిర్ణయించి చెప్పరాదు నేఁడీతని మహిమ ॥ ॥ ఈతఁడు ॥

**04.** చరణం :

వరుఁడు సీతకు పరాత్పరుఁడు కోదండదీక్షా - ।
గురుఁడు దివ్యామోఘశరుఁడు ।
నిరతి శ్రీ వేంకటాద్రి నెలవై యుండేటివాఁడు ।
సరి భరత లక్ష్మణ శత్రుఘ్న సహితుఁడు ॥ ॥ ఈతఁడు ॥

\- - -